

# మన గురజాడ

వేదగిరి రాంబాబు

# మన గురజాడ

## గురజాడ 150వ జయంతి సందర్భంగా

## వేదగిరి రాంబాబు నివాళి


ప్రచురణ

**శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్**

బ్లాక్-6, ఫ్లాట్-10, హెచ్.ఐ.జి-1

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500 044.

సెల్: 9391343916

# MANA GURAJADA

by

**Dr. VEDAGIRI RAMBABU**


| | | |
|---|---|---|
| First Edition | : | September 2011 |
| Price | : | Rs. 30/- |
| Cover Design | : | **Sri Bali** |
| Copies available at | : | **All branches of Visalandhra**<br>**Navodaya Book distributers**<br>Opp. Aaryasamaj, Koti, Hyderabad<br>**Navayuga Book House**<br>Koti, Hyderabad |
| DTP | : | **Manu Graphics**<br>1-8-185/2, Chikkadpally<br>Hyderabad - 500 020<br>Ph: 040-27633574 |
| Printed at | : | **Venu Graphics**<br>2-1-392/1/6<br>Opp: Fever Hospital<br>Nallakunta, Hyderabad-44<br>Ph: 9247303783 |
| Published by | : | **Sri Vedagiri Communications**<br>HIG - I, Block-6, Flat 10<br>Baghlingampally<br>Hyderabad |

# ముందుమాట

తెలుగు పాఠకదేవుళ్ళందరికీ నమస్కారాలు.

గురజాడవారి 150వ జయంతి సందర్భంగా 'నివాళి'గా ఈ చిరు గ్రంథాన్ని తెస్తున్నాను. గురజాడవారి గురించి కొన్ని వివరాలనైనా ఈ చిరుగ్రంథం ముందుతరాలవారికి అందించగలదని ఆశ. గురజాడవారి గురించి ఇంతకు ముందు ఎన్నో గ్రంథాల్ని ఎంతోమంది రాశారు. వాళ్లందరికీ నా నమస్కారాలు. ఆ రచనలను చదివిన తర్వాత ఆయన బంధువులతో మాట్లాడిన తర్వాత ఈ ధైర్యం చేయగలిగాను. రచయితకు వ్యక్తిత్వం, నిబద్ధత ఎంత ముఖ్యమో–అటువంటి రచయితల చేతుల్లో సాహిత్యం ఎంత ప్రయోజనాన్ని సాధించగలదో గురజాడ వారి జీవితం మనకు చెప్పకనే చెబుతుంది. గురజాడవారి ఇంట్లో–విజయనగరంలో–గురజాడ 150వ జయంతుత్సవాల సందర్భంగా – ఈ చిరు గ్రంథం ఆవిష్కరణ జరగడం నాకెంతో ఆనందంగా ఉంది. ఈ చిరుగ్రంథం చివర్న గురజాడవారి ఇంట్లో వున్న, వారు చదివిన గ్రంథాల పట్టికలను కూడా జతపరుస్తున్నాము.

అందరికీ నమస్కారాలు తెలుపుకుంటూ, శలవ్–

మీ

**వేదగిరి రాంబాబు**

21-09-2011

# గురజాడ బాల్యం

కౌసల్యాదేవికి తొమ్మిది నెలలు నిండక ముందే మగశిశువు జన్మించాడు. గర్భంలో ఉన్నప్పటి నుంచే ఆయన ద్రష్టేమో, పుట్టిన తర్వాత నిర్వర్తించాల్సిన కార్యక్రమాలెన్నో ఉన్నాయని ముందే తెలుసేమో-నెలలు కూడా నిండకముందే ఏడవ నెలలోనే జన్మించాడు. ఆ శిశువుని కొంత కాలం పట్టువస్త్రాలలోను, దూదిలోనూ ఉంచి చాలా జాగ్రత్తగా పెంచారు. 21-10-1862 నాడు రాయవరం గ్రామంలో అర్భకుడిగా జన్మించిన ఆ శిశువు యుగకర్తవుతాడని అప్పట్లో ఎవ్వరూ అనుకొని కూడా అనుకొని ఉండరు. పుట్టిన నాలుగు నెలలకు నామకరణం చేశారు. హంసలాగా బతికిన ఆయన, మరణించి శతాబ్దం కావస్తున్నా తెలుగువాళ్ల అలాగే జీవిస్తున్నారు. తెలుగు హృదయాలలో, మనస్సుల్లో ముద్రించుకుపోయిం దాయన పేరు.

ఆయన పూర్వీకులది కృష్ణాజిల్లా గన్నవరం తాలూకాలోని గురజాడ గ్రామం అని చెప్పగానే ఆ మహానీయుడెవరో మీరు గుర్తించేసే ఉంటారు.

కృష్ణాజిల్లా గురజాడనుంచి పట్టాభిరామయ్యగారు ఉద్యోగరీత్యా మచిలీపట్నం వెళ్ళారు. అక్కడే తాము పనిచేసే సంస్థ యజమాని త్రినాథుని కుమార్తెతో వారి వివాహం జరిగింది.

పట్టాభిరామయ్యగారికి ముగ్గురు పుత్రులు కలిగారు. నరసింహం, సీతాపతి, కొండయ్య. నరసింహం పిల్లలు పుట్టకుండానే మరణించారు. సీతాపతికి ఇద్దరు కుమారులు - వేంకట రామదాసు, కొండలరావు. మూడవ కుమారుడు కొండయ్య శ్రీకాకుళం జిల్లా పాలకొండలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నప్పుడు రెండో అన్న సీతాపతి స్వర్గస్తులయ్యారు. దాంతో వేంకటరామదాసు, కొండలరావులు పినతండ్రి కొండయ్య సంరక్షణలో పెరగసాగారు. అప్పటికి వేంకటరామదాసు వయస్సు పదహారేళ్ళు మాత్రమే! వేంకటరామదాసు సంస్కృతాంధ్ర భాషల్లో మంచి పాండిత్యాన్ని సంపాదించారు.

ఆ రోజుల్లో టైపు లేదు, ప్రింటింగ్ ప్రాచుర్యంలోకి రాలేదు. దాంతో ఏ ఉద్యోగానికి వెళ్ళినా దస్తూరి బాగుంటేనే ప్రాముఖ్యమిచ్చేవాళ్ళు. వెంకటరామదాసు చాలా చిన్న వయస్సులోనే ఉద్యోగాన్ని సంపాదించగలగడానికి కారణం ముత్యాల్లాంటి ఆయన దస్తూరీయే!

ఒక రోజు విశాఖపట్టణము కలెక్టర్, ఒక నూరు పేజీల రిపోర్ట్‌ని రెండ్రోజులలో రాసి, పంపించమని కొండయ్యని ఆదేశించారు. దస్తూరి బాగుండాలి. రెండ్రోజుల్లో పూర్తి చేయాలి. ఎలా? ఆయన అయోమయంలో పడ్డప్పుడు వేంకటరామదాసు రాసిస్తానన్నాడు బాబాయితో. అనడమే కాదు, అడిగినదాని కన్నా ఓ పూట ముందే ముత్యాల్లాంటి దస్తూరీతో రాసిచ్చాడు కూడా.

రిపోర్ట్‌ను చూసి ముచ్చటపడిన కలెక్టర్, ఏ ఉద్యోగి దానిని అంత చక్కగా సకాలంలో రాసిచ్చాడని ఆరా తీసినప్పుడు, పదహారు సంవత్సరాల వయస్సున్న, కొండయ్య అన్నగారి అబ్బాయని తెలిసింది. పద్దెనిమిదేళ్ళు లేకపోవడంతో రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లోకి తీసుకోలేక విజయనగరం సంస్థానంలో ఉద్యోగాన్నిప్పించారు – కుమరాం ఠాణాలో పేష్కారుగా. చీపురుపల్లికి మూడు మైళ్ళ దూరంలో ఉన్న చిన్న గ్రామం అది.

వేంకట రామదాసుకి, ఆ తర్వాత గొడవర్తి వెంకటకృష్ణయ్యగారి కుమార్తెతో వివాహమైంది. వీళ్ళకి ప్రథమ పుత్రుడు అప్పారావు నెలలు నిండకుండా జన్మించాడు. విపరీతమైన తెలివితేటలు గల ఆ బాలుడు ఫోర్త్ ఫారం చదివే రోజుల్లోనే ఆంగ్లంలో పద్యాలు రాసేవాడు. మితభాషి.

పాపయ్య, గిడుగు రామమూర్తి ఆయన మిత్రులు. విజయనగరం కాలేజీలో కలిసి చదువుకున్నారు. అప్పారావుగారి బాల్య స్నేహితులలో మరొకరు షరాఫ్‌ఖానా వేంకటకృష్ణారావు. ఈయన ఎంత లావుగా ఉండేవాడో అప్పారావు అంత సన్నగా ఉండేవారు. అప్పారావుగారి గురించి మాట్లాడుతూ వేంకట కృష్ణారావు 'నాకు ఒక తులం బుద్ధి, అప్పారావుకి ఓ పౌను మాంసం దేముడు ఎక్కువగా ఇచ్చి ఉంటే మేమిద్దరం మూడు లోకాల్ని జయించేవాళ్ళం' అనే వాడట. అప్పారావుగారి 'ముత్యాల సరాలు' గేయాల్లో భార్యాభర్తల సంభాషణలో ఆయన చిన్ననాటి విషయాల చర్చలు మనకి కనిపిస్తాయి.

మెట్రిక్యులేషన్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన అప్పారావుగారు, సి.చంద్రశేఖర శాస్త్రిగారు ప్రిన్సిపాల్‌గా ఉన్న విజయనగరం కళాశాలలో చేరారు. ఆయన స్ఫూర్తితోనే అప్పారావుగారికి ఆంగ్లభాషపట్ల అభిరుచి పెరిగింది. చదువుకునే రోజుల్లోనే ఆంగ్లభాషలో చక్కటి పద్యాలు, వ్యాసాలు రాయడానికి కారణం ఆయనే! గుండుగుర్తి వెంకటరమణయ్య పంతులు గారు విజయనగరంలోనే 'లీషర్ అవర్' అనే పత్రికను నడిపేవారు. అప్పారావుగారు రచించిన 'కకూ' ఆంగ్ల గీతంతో బాటు సారంగధర మొదట 'లీషర్ అవర్' లోనే ప్రచురితమైంది. మరికొన్ని అప్పారావుగారి రచనలు ఈ పత్రికలోనే ప్రచురితమయ్యాయి.

## గురజాడకు జాడ

గురజాడ అప్పారావుగారికి, వెంకటరమణయ్యగారి ద్వారానే కలకత్తాలోని 'రీస్ అండ్ రయ్యత్' అనే పత్రిక సంపాదకుడు శంభుచంద్ర ముఖర్జితో పరిచయమైంది. ఆ రోజుల్లో కలకత్తా నుంచి వచ్చే ఆంగ్లపత్రికలో రచనలు ప్రచురణ కావడం సామాన్యవిషయం కాదు. ఎంతో యోగ్యమైన రచనల్ని ఆ పత్రికలో ప్రచురించేవారు శంభుచంద్రముఖర్జి. అప్పారావుగారు 1883లో.. అంటే ఆయన 21వ సంవత్సరంలో ఎఫ్.ఎ.రెండవ సంవత్సరం చదువుతున్నప్పుడు రచించిన 'సారంగధర' ఆంగ్ల ఖండకావ్యాన్ని తమ పత్రికలో పునః ప్రచురించి ప్రోత్సహించారు.

సాధారణంగా ఒకే భాష మాట్లాడేవాళ్లమధ్య సాహితీ బాంధవ్యముంటుంది. అలాంటిది భిన్న భారతీయ భాషలకు చెందిన వాళ్ళ మధ్య, అదీ మరో దేశభాషవల్ల బాంధవ్యం ఏర్పడడం ఆశ్చర్యం కలిగించే విషయమే. శంభు చంద్రముఖర్జీ బెంగాలి. గురజాడ తెలుగువారు. ఇద్దరి మధ్యా ఆంగ్లంలో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచేవి.

తమకి బాగా నచ్చడంతో సమీక్షకోసం వచ్చిన 'లీషర్ అవర్' పత్రికలోని సారంగధరని 'రీజ్ అండ్ రయ్యత్' లో మళ్ళీ ప్రచురించారు. దాంట్లో 'సారంగధర'ని చదివే విజయనగరరాజా ఆనంద గజపతిరాజుగారు గురజాడపట్ల ప్రత్యేక అభిమానాన్ని ఏర్పరుచుకున్నారు.

'సారంగధర'ని ప్రచురించిన తర్వాత శంభుచంద్ర ముఖర్జీగారికి కూడా గురజాడంటే ప్రత్యేక అభిమానం ఏర్పడింది. ఇద్దరి మధ్యా ఉత్తర ప్రత్యుత్తరాలు

కొనసాగేవి. వాటి ద్వారా శంభుచంద్ర ముఖర్జీ గురజాడలో మంచి స్ఫూర్తిని కలిగించారు.

గురజాడను సంపూర్ణ సాహిత్య జీవిగా మార్చడానికి శంభు చంద్రముఖర్జీ ఉత్తరాల ద్వారా ఎన్నో సలహాలిచ్చేవారు.

"చదువు, ఆలోచన రేకెత్తించే కావ్యాలేగాక అన్నిరకాల పుస్తకాల్ని చదువు. అయితే చదువే సమస్తం కాదు. జీవితంస్థానాన్ని అది దురాక్రమించకూడదు. జీవితంలో అనుభవానిది మొదటిస్థానం, పుస్తకానుభవానికి రెండో స్థానం ఇవ్వు. ప్రకృతిని బాగా చదువు. అదే గొప్ప పాఠశాల. దగ్గరలో ఉన్న చోట్లకే వెళ్ళి చూడు. అందాన్ని, అందవికారాన్ని కూడా చూడు. మనుషుల మానసిక ప్రవృత్తులను అనుసరించి వాటి బలాబలాలను సరిగా గమనించిమరీ అనుసరించు. ఈ విషయాల గురించి ఇతరులేమి చెప్పారో గుర్తుంచుకుంటూనే, వాళ్లమీద అట్టే ఆధారపడకుండా నీమీద ఎక్కువ నిఘా ఉంచుకో. నీ స్వశక్తిసామర్థ్యాలనే వెలికితీసుకోవాలిగాని ఇతరులను అనుకరించకూడదు.. నీది కాని భాషలో రాస్తున్నావు గనుక బాగా చదువుకుని దాన్ని నీ చెప్పుచేతల్లోకి తీసుకోవాలి. ఆ భాషని మాట్లాడేవాళ్ళ మనోభావాలని ఎలా ప్రకటించుకుంటారో తెలుసుకునేందుకు చదివేదేదో ఒళ్ళు దగ్గర పెట్టుకుని చదవాలి. నీ ప్రతిభకి తగిన దారిని నువ్వే ఎన్నుకోవాలి. భాషమీద అధికారం వచ్చాకే నువ్వు చెప్పదలచుకుంది చెప్పు..' ఇలాంటి ఎన్నో విశేషాల్ని గురజాడకి ఉత్తరాల ద్వారా బోధించారు గురువు శంభుచంద్ర ముఖర్జీ.

విచిత్రమేమిటంటే శంభుచంద్ర ముఖర్జీ గురజాడని "ఆంగ్లభాషపట్ల వ్యామోహాన్ని తగ్గించుకో. ఆంధ్రభాషపట్ల అభిమానాన్ని పెంచుకో. అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని ఆంధ్రప్రజల్లో అభిమానాన్ని పెంచు' అని సలహా ఇవ్వడంతో తెలుగులో రాయాలనే కోరిక గురజాడకి కలిగింది.

ఆ స్ఫూర్తికి విజయనగర రాజు ఆనందగజపతిరాజు ప్రోత్సాహం తోడయి తెలుగులో మొదటి వ్యావహారికభాషా రచన, మొదటి ఆధునిక నాటకం 'కన్యాశుల్కం' ఆవిర్భవించింది. ఆ తర్వాత గురజాడ, మొదటి ఆధునిక కథ, ఆధునిక కవిత్వావిర్భావానికి కారకులయ్యారు. ఇలా అనేక ప్రక్రియలకు ఆధునిక జాడ గురజాడదై, ఆయన ఆధునిక సాహిత్య యుగకర్తయ్యారు.

ఆరోజు శంభుచంద్ర ముఖర్జీ, గురజాడకి తెలుగులో రచనలు చేయమనే సలహా ఇవ్వకపోతే – గురజాడ అందరూ తమ ఆంగ్ల రచనల్ని మెచ్చుకుంటున్నారని ఆంగ్లంలోనే రాసుకుంటూ పోతే ఏమయ్యేది? గురజాడ తెలుగు సాహిత్యాన్ని ఒక మలుపు తిప్పడం వెనుక ఒక బెంగాలీ ప్రోత్సాహముందంటే ఆశ్చర్యంగా లేదూ?

పైగా వీళ్ళిద్దరూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకున్న భాష ఆంగ్లం. అందుకేనేమో గురజాడ రచనల్లో విశ్వజనీనత ఉంది. 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అనే గురజాడ రాసిన దేశభక్తి గేయం మన దేశానికే కాదు ఏ దేశానికైనా దేశభక్తి గేయం అవుతుంది.

అప్పారావుగారికి చెన్నపట్టణం వెళ్ళి న్యాయవాది పరీక్షకు చదవాలని ఉండేది. కాని అప్పారావుగారు బియ్యే పాసయ్యేసరికి తండ్రి అరవై రూపాయల జీతంతో అమీన్‌గా పనిచేస్తుండేవారు. తమ్ముడు శ్యామలరావు ఇంకా మెట్రిక్యులేషన్ చదువుతున్నాడు. దాంతో ఉద్యోగం చేయాల్సిన అవసరం రావడంతో విజయనగరం మహారాజావారి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడుగా చేరారు. ఇంతలో విజయనగరం రెవెన్యూ డివిజన్‌లో గుమస్తా పని ఖాళీకావడంతో, ఇరవై అయిదు రూపాయల జీతంతో అక్కడ చేరారు.

అప్పారావుగారు రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో గుమస్తాగా చేరినట్లు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్‌గా పనిచేస్తున్న నాగోజీరావుగారికి తెలిసింది. ఆయన అప్పారావుగారి 'కకూ, సారంగధర' లాంటి రచనలు చదివి ఉన్నారు. ఆయనకి సాహిత్యమంటే అభిమానం. ఈయనే విజయనగరం మహారాజా ఆనందగజపతిరాజు గారికి అప్పారావుగారి గురించి చెప్పి విజయనగరం కళాశాలలో లెక్చరర్‌గా నియమించాలని తలచారు. మహారాజావారు అప్పారావుగారి రచనల గురించి విని, తమ కళాశాలలో లెక్చరర్‌గా నియమిస్తానని నాగోజీరావుగారితో చెప్పారు.

ఆవిధంగా అప్పారావుగారు రాజావారి కళాశాలలో లెక్చరర్‌గా ఉద్యోగంలోకి ప్రవేశించారు.

అప్పారావుగారు బియ్యేలో చదువుకున్నవి తర్క వేదాంతాలు. చరిత్ర పాఠాలు చెప్పాల్సి వచ్చింది. అందుకని ఆయనకి ఆంధ్రదేశ చరిత్రలోను, కళింగదేశ చరిత్రలోనూ కృషి చేయడానికి అవకాశం కల్గింది. మనదేశంలో సరైన చరిత్ర

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2250**

* * *

**Read other books of Dr. Vedagiri Rambabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Dr.+Vedagiri+Rambabu&id=814**